## 97. అల్ ఖద్ర్ — సూరతుల్ కద్ర్ — 97 سُورَةُ القَدْرِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| **1** నిశ్చయంగా మేము దీనిని (ఈ ఖుర్ఆనును) ఘనమైన రాత్రి యందు అవతరింపజేశాము. | ఇన్నా అన్‌జల్‌నాహు ఫీ లైలతిల్ కద్ర్ (1) | اِنَّاۤ اَنۡزَلۡنٰهُ فِىۡ لَيۡلَةِ الۡقَدۡرِ ① |
| **2** ఘనమైన రాత్రి గురించి నువ్వేమనుకున్నావు? | వమా అద్‌రాక మా లైలతుల్ కద్ర్ (2) | وَمَاۤ اَدۡرٰٮكَ مَا لَيۡلَةُ الۡقَدۡرِ ② |
| **3** ఘనమైన రాత్రి వెయ్యి నెలల కంటే కూడా మేలైనది. | లైలతుల్ కద్రి ఖైరుమ్ మ్మిన్ అల్ఫి షహ్ర్ (3) | لَيۡلَةُ الۡقَدۡرِ ۙ خَيۡرٌ مِّنۡ اَلۡفِ شَهۡرٍ ③ |
| **4** ఆ రాత్రి యందు దైవదూతలు, ఆత్మ (జిబ్రయీల్) తమ ప్రభువు ఉత్తర్వుపై సమస్త విషయాల (నిర్వహణ) నిమిత్తం (దివి నుంచి భువికి) దిగివస్తారు. | తనజ్జలుల్ మలాఇకతు వ ర్రూహు ఫీహా బి ఇజ్‌ని రబ్బిహిమ్ మిన్ కుల్లి అమ్ర్ (4) | تَنَزَّلُ الۡمَلٰٓـئِكَةُ وَالرُّوۡحُ فِيۡهَا بِاِذۡنِ رَبِّهِمۡ ۚ مِنۡ كُلِّ اَمۡرٍ ④ |
| **5** ఆ రాత్రి ఆసాంతం శాంతియుతమైనది – తెల్లవారే వరకూ (అది ఉంటుంది). | సలామున్ హియ హత్తా మత్ల్‌ఇల్ ఫజ్ర్ (5) | سَلٰمٌ ۛ هِىَ حَتّٰى مَطۡلَعِ الۡفَجۡرِ ⑤ |